కర్నూలు | నంద్యాల
వార్త
6 ఆగస్టు, 2023 ఆదివారం, పేజీలు 4

శ్రీమఠంలో శ్రీనివాసులస్వామికి ప్రత్యేక పూజలు

- పగడాల ఆనందతీర్థాచార్యులకు బిరుదు ప్రధానం
- భక్తులకు పీఠాధిపతి అనుగ్రహ సందేశం

మంత్రాలయం, ఆగస్టు 5, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీమఠంలో శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. టిటిడి దాససాహిత్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ పగడాల ఆనందతీర్థాచార్యులు టిటిడి నుండి శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి ప్రతిమలను శ్రీమఠానికి సమర్పించారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ ప్రతిమలకు శ్రీ భూలక్ష్మి సమేత శ్రీనివాసులకు ఊంజల మంటపంలో పీఠాధిపతి పుష్పార్చన తదితర పూజలు చేశారు. అనంతరం మంగళ హారతిచేశా రు. ఈ సందర్భంగా పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. ఆనందతీర్థాచార్యులను పట్టువస్త్రాలు, పరిమళ ప్రసాదం, ఫల, పు ష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఆనందతీర్థాచార్యులకు పీఠాధిపతి దాససాహిత్యంలో చేసిన సేవలను గుర్తించి హరిదాస సాహిత్య భూషణ్ బిరుదుతో ఘనంగా సన్మానించారు.

సాగునీటి విడుదల ఏప్పుడో..

- శ్రీశైలంలో 860 అడుగుల నీటిమట్టం
- సాగునీటి కోసం రైతాంగం ఎదురుచుపులు
- ఈనెల 8న జరిగే ఐఏబి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్న అధికారులు

పెరిగిన వరినారును చూపుత్న్న రైతు

నంద్యాల మున్సిపాలిటి, ఆగష్టు 5, ప్రభాతవార్తః సాగునీటి కోసం ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు రాయలసీమ రైతాంగం ఎప్పుడేప్పుడా అని ఎదురుచుస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి మట్టం 860 అడుగులు చేరుకోవడంతోనే రైతులు సాగునీటిపై ఆశలు పెంచుకున్నారు. అయితే ఇప్పటి వరకు అధికారులు సాగునీటి విడుదలపై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అందోళన చెందుతున్నారు. అయితే ఈనెల 8న నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగే ఐఏబి సమావేశంలో సాగునీటి విడుదలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వివరాల్లో వెళ్లితే కెసికెనాల్, తెలుగుగంగ కింద సుమారు నంద్యాల జిల్లాలో 3 లక్షలకు పైగా ఎకరాల్లో రైతులు వివిధరకాల పంటలను సాగుచేస్తున్నారు. ఈక్రమంలో గత 20 రోజుల క్రితం రైతాంగతం వరుణుడిపై ఆశలు పెంచుకొని వరినాట్లు సాగుచేశారు. కనీసం ఒకనెలరోజులకైనా వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండుతాయని రైతులు భావించారు. అయితే ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్ నుండి 36 వేల క్యూసెక్కుల వరదనీరు చేరుతుండడంతో శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి మట్టం 860 అడుగులకు చేరుకుంది అయితే రిజర్వాయర్‌లోకి వచ్చే వరదనీటి ప్రవాహం తగ్గిపోవడంతో ఇటు అధికారుల, అటు రైతాంగం కలవరం చెందుతున్నారు. పోతిరెడ్డిపాడు వద్ద నుంచి 840 అడుగుల నీటి మట్టం నుంచే విడుదల చేసుకునే అవకాశంః శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి మట్టం 840 అడుగుల నుంచే పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల చేసుకునే అవకాశం ఉంది. ఈక్రమంలో గతంలో మాజీ ఎంపీ ఎస్వీవైరెడ్డి పోతిరెడ్డిపాడు వద్దకు వెళ్లి నీటి విడుదల చేసేవారు. అయితే ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటిమట్టం 860 అడుగులు చేరినప్పటికి పట్టుకునేవారు కరువయ్యారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం వున్ననీటి మట్టం ద్వారా కనీసం పోతిరెడ్డిపాడు నుంచి 25 వేల క్యుస్కెల నీరు విడుదల చేసుకునే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. అయితే అధికారులు మాత్రం తమకు ఉన్నతాధికారుల అదేశాలు లేవని చెబుతున్నారు. ప్రస్తుతం వరినాట్లు జరగనుండడంతో వరిపంట సాగుచేసుకోవడానికి సాగునీరు రాకపోవడంతో రైతులు అందోళన చెందుతున్నారు. అయితే కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ రైతాంగం వరిపంట సాగుచేయవద్దని అరుతడి పంటలు మాత్రమే సాగుచేయాలని ఒక ప్రకటన చేశారు. అయినప్పటికి రైతాంగం మాత్రం వరుణదేవుడిపై ఆశలు పెంచుకొని కెసికెనాల్, కుందూకింద వరిపంట సాగుచేశారు. అయితే శ్రీశైలం రిజర్వాయర్ లోకి ఇన్‌ఫ్లో తగ్గిపోవడంతో అధికారులు ఐఏబి సమావేశంలో ఏర్ణయం తీసుకుంటారోనని ఎదరుచుస్తున్నారు.

సాగునీటికోసం అందోళన చెందుతున్న రైతులు

అంగరంగ వైభవంగా టీజీ భరత్ జన్మదిన వేడుకలు

- నన్ను అశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు - టిజీ భరత్

జన్మదినం సందర్భంగా టిజి భరత్‌ను అభినందిస్తున్న టిడిపి నాయకులు

కర్నూలు న్యూసిటి, ఆగష్టు 5, ప్రభాతవార్తః జన్మదిన వేడుకల సందర ్భంగా తనను అశీర్వదించిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టిజి భరత్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్టీబిసి కళాశాల మైదానంలో టిజి భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు ప్రజలు భారీగా జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు టిజి భరత్ ప్రజలతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యకర్తలు, టిజి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సుమారు 60 వేల మందికి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా టిజి భరత్ మాట్లాడుతూ తనపై ప్రేమ చూపిస్తున్న కర్నూలు ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసేవలో టిజి కుటుంబం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. తన తండ్రి టిజి వెంకటేష్ కర్నూలు ప్రజలకు ఎంతో సేవ చేశారని అదేబాటలో తాను కూడ ముందుకు వెళ్తున్నట్లు భరత్ తెలిపారు. తాను ఈస్థానంలో ఉన్నాను అంటే అందుకు తన తండ్రి కారణం అన్నారు. అంతకు ముందు అభిమానులు టిజి భరత్‌ను భారీ గజమాలతో సత్కరించారు. కులమతాలకతీతంగా ప్రార్థనలు చేసి ఆశీర్వచనాలు అందించారు. కార్య క్రమంలో టిడిపి నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిటి నాయుడు, అకేపోగు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే రాష్ట్రం వైద్యపరంగా అగ్రగామి

-పేదవాడి ప్రజారోగ్యానికి జగన్ పెద్దపీట
- గత పాలకులు ప్రజల ఆరోగ్యం గాలికి

2లో

నంద్యాల క్రైం, ఆగష్టు 5, ప్రభాతవార్తః దేశంలోనే రాష్ట్రం ప్రభుత్వం వైద్యపరంగా అగ్రగామిగ నిలిచిందని ప్రజా సంక్షేమ ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ స్పెషల్ అఫీసర్ డా.అశోక్‌లు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యేస్వగృహంలో ఆరోగ్యశ్రీ ప్రతినిధులతోకలిసి విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా ఎమ్మెలే ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతే ్యక శ్రద్ధచూపిస్తుందని తెలిపారు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రులను తీర్చిదిద్దిందన్నారు. దివంగత నేత డా.వైయస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన 108, 104ను పరిచయంచేస్తే జగన్ ప్రభుత్వం ప్రతిపేదవానికి 3600 రకాల, అపరేషన్ చికిత్సలు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ పేదవానికి వరంలాంటిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతిపేదవాడు ఆరోగ్యశ్రీని వినియోగించుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారని అరోపించారు. ఆరోగ ్యశ్రీ నిధులు కోట్లాదిరూపాయలు గత ప్రభుత్వాలు దారిమల్లించాయని అరోపించారు. 108, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలే కాకుండా పేదవారిని ఇంటివద్దకు వైద్యసేవలు అందించాలనే ఫ్యామిలీ డాక్టరు కాన్సెప్ట్ తీసుకువచ్చి ఆరోగ్యరక్షణ కల్పిస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సర్వజన అసుప త్రిలో అధునిక నూతన ఓపి విభాగం అపరేషన్ థియోటర్ల రోగులకు సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ కింద బ్లాక్ ఫంగష్, కరోనా వైద్యసేవలు చేయించి పేదలకు ప్రాణం పోసిన ఘనత ముఖ్యమంత్రి అన్ ్నరు. డయాలసిస్‌రోగులకు అర్థికసాయం, ఉచిత డయాలసిస్ కొరకు ఆర్థికసాయం కాక ఉచిత డయాలసిస్ సౌకర్యాన్నికల ్పించామన్నారు. గత ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పథకాన్నినీరుగార్చారని అరోపించారు. ప్రభుత్వం తేవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు.

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించండి

- జిల్లా కలెక్టర్ డా.సృజన

2లో

కర్నూలు, ఆగస్టు 5, ప్రభా తవార్త : బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి .సృజన టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంకాలం జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో వివిధ అంశాల మీద జిల్లా కలెక్టర్ డాక్టర్.జి .సృజన టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిస్టం డ్రాప్ అవుట్లు ,స్కూల్ డ్రాప్ అవుట్ లు, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు , బడి వయసు కలిగి బడి బయట ఉన్న పిల్లలను స్కూల్లో చేర్పించి వారిని స్టూడెంట్ ఇన్ఫోలో అప్డేట్ చేయించే బాధ్యత జిల్లా విద్యాధికారి , అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సర్వ శిక్ష అభియాన్ పి ఓ , ఎంఈఓ లదేనని కలెక్టర్ టెలికాన్ఫరన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ స్టూడెంట్ ఇన్ఫోలో రాని వెయ్యి మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న 23,000 విద్యార్థులను జ్ఞానభూమి పోర్టల్ నుండి స్టూడెంట్స్ ఇన్ఫోలోకి మార్పించడం ఆర్ఐఓ , డివిఈవో ల బాధ్యత అని తెలిపారు.

రూ.168కోట్లతో త్వరలో 32వేల ఎకరాలకు నీరు అందిస్తాం



2లో

- జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షం
- సచివాలయ నిధుల ద్వారా నేలతలమర్రిలో రూ.10లక్షలతో సిసిరోడ్లు,డ్రైనేజీలకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- హంద్రీనీవా ద్వారా త్వరలో 32వేల ఎకరాలకు నీరు అందిస్తాం : మంత్రి గుమ్మనూరు జయరాం

దేవనకొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త : రూ.168కోట్లతో త్వరలో హంద్రీ నీవా ద్వారా త్వరలో 32వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం దేవనకొండ మండలం లోని నేలతలమర్రి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వైసిపి నాయకులు రాజారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించా రు. ముందుగా గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ గ్రామంలోని 35శాఖల పనులు సుమారు 500వరకు సర్వీసులు గ్రామ పరిధిలోనే సేవలందిస్తూ ప్రజాసమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేవిధంగా సచివాలయ సిబ్బంది భాద్యతహితంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం మంత్రి జయరాం గ్రామంలో జగనన్న సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా గర్భిణులు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలనిస్తోందని పేదరికంతో గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతో రక్తహీనతకు గురవుతున్నారని దీనిని గుర్తించిన ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని తెచ్చిందన్నారు. గ్రామంలో పర్యటిస్తూ మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. నేలతలమర్రి పంచాయతీలో దాదాపు మొత్తం 11 కోట్లు అర్హత ఉన్నప్రతిఒక్కరికి పైసా అవినీతి లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. నేలతలమర్రి గ్రామంతో పాటు పంచాయతీ పరిధిలోని బైరవాణికుంట, తిప్పతల మర్రి గ్రామాల్లో మౌలిక సదుపాయాలైన సిసిరోడ్లు, డ్రైనేజీలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.

సకాలంలో అక్సిజన్ అందక శిశువులు మృతి

- వైద్యాధికారులు ఒకలాగ.....బాధితులు ఒకలాగ
- ముగ్గురు నవజాత శిశువులు మృతి
- అక్సిజన్ పెట్టకపోవడం వల్లనే మృతి తల్లి అవేదన

నంద్యాల, ఆగష్టు 5, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా సర్వజన ప్రభుత్వాసుపత్రిలో శనివారం కొంత సమయం రోజులోనే ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందడం కలకలం రేగింది. అయితే అక్సిజన్ పెట్టకపోవడం వల్లే తమ పాప మృతిచెందిందని తల్లి లక్ష్మీదేవి అవేదన వ్యక్తం చేసింది. అయితే సీరియస్ కండిషన్‌లో ఉన్న శిశువులను అసుపత్రికి తీసుకువచ్చారని తాము ఎన్ని ప్రయత్నాలుచేసినా నవజాత శిశువులను కాపాడలేకపోయామనే ఇందులో తమ తప్పెమీలేదని సూపరింటెండెంట్ ప్రసాదరావు తెలిపారు. దీంతో ఈసంఘటనపై ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక ్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే బనగానపల్లె గోరుమానుకొండ గ్రామానికి చెందిన శ్రావణి, గోపి దంపతులకు రెండు రోజుల క్రితం ఇద్దరు కవల పిల్లలను అక్కడే ప్రభుత్వాసుపత్రిలో జన్మించారు. కాగ ఈ కవల పిల్లలకు సీరియస్‌గా ఉండడంతో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రి సిబ ్బంది మెరుగైన వైద్యం కోసం జిల్లా అసుపత్రి అయిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు.

2లో

ఉరివేసుకుని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు డిప్యూటీ మేనేజర్ మృతి

బనగానపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న పోతూరు శ్రీనివాసులు(40) స్థానిక పెండేకంటినగర్‌లోని తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసులు శనివారం తెలిపారు. మృతుడి భార్య అనిత, పోలీసులు తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసులు విజయవాడ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుండి జూన్ నెలలో బనగానపల్లె బ్రాంచ్‌కు బదిలీపై వచ్చారన్నారు. కాగా శ్రీనివాసులుకు వివిధ బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు, క్రెడిట్‌కార్డు లోన్లు మరియు గోల్డ్ లోన్ల అప్పులు ఉన్నాయని వీటిని భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డట్లు వారు తెలిపారు. ఈ మేరకు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రతి ఇంటికి సంక్షేమం : ఎమ్మెల్యే

2లో

తుగ్గలి, ఆగస్టు 5, ప్రభాతవార్త : ప్రతి ముఖంలో ఆనందం పేదప్రజల సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని మామిళ్లకుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఆ గ్రామ వైసిపి నాయకులు హనుమంతరెడ్డి, సచివాలయ కన్వినర్ సత్యప్ప, బిసి సెల్ నాయకులు ఆంజనేయులు, హనుమంతు, సంఘాల సురేష్‌లు బాణాసంచా కాల్చి, డ్రమ్స్, వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. ముందుగా ఆ గ్రామంలో శ్రీరాముల దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలను నిర్వహించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్దిని వారికి వివరిస్తూ పలు సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆర్థిక స్థితిగతులను కల్పించే దిశగా నవరత్నాల పథకాలతో కుల, మత, ప్రాంత, రాజకీయాలక తీతంగా అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందిస్తున్నామన్నారు.

దెయ్యాల కథలు వింటూ విద్యార్థి అదృశ్యం....

- విద్యార్థి అదృశ్యంపై డీఎస్‌డబ్ల్యూఈఓ చింతామణి విచారణ

మిడుతూరు, ఆగస్టు05, ప్రభాతవార్త ; విద్యార్థులు రాత్రి సమయంలో ఒకరికొకరు ఆ కథలు, ఈ కథలు అంటూ చివరికి దయ్యాల కథలు చెప్పుకొని వాటిని ఊహించుకొని చివరికి ఒక విద్యార్థి అదృశ్యమై అవ్వ ఊరిలో ఉన్నాడు అనే సమాచారం అందింది. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కుమారుడు శ్యామ్ మిడుతూరులోని ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ స్థానిక మోడల్ పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. అయితే విద్యార్థి ఇటీవల తన గ్రామానికి వెళ్లి నేను హాస్టల్‌కి వెళ్లను భయమవుతుందని తల్లిదండ్రులతో చెప్పినట్లు తెలిసింది. అయితే తల్లిదండ్రులు ఆ విద్యార్థికి నచ్చజెప్పి పంపగా, ఆ విద్యార్థి హాస్టల్‌కు, పాఠశాలకు వెళ్లలేద న్నట్లు తెలిసింది. దీంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న డీఎస్‌డబ్ల్యూఈఓ చింతామణి, ఏఎస్‌డబ్ల్యూఓ సుబ్బారెడ్డిలు శనివారం మిడుతూరు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విచారించారు. శుక్రవారం ఆ విద్యార్థి మోడల్ పాఠశాలకు హాజరుకాలేదని ప్రిన్సిపల్ సలీం చెప్పారు. అయితే ఆ విద్యార్థి తన అవ్వ గ్రామంలో ఉన్నట్లు సమాచారం అందిందని అధికారులు చెప్పారు. పిల్లలు చెప్పుకున్న దయ్యాల కథల వల్ల విద్యార్థి భయపడి వెళ్లినట్లు తెలిసింది.

రూ.168కోట్లతో త్వరలో 32వేల ఎకరాలకు నీరు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆలూరు నియోజకవర్గంలో హంద్రీనీవా ఆయకట్టు పూర్తికావడం ద్వారా సుమారు 61వేలపైచిలుకు ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. ప్రస్తుతం 29వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. మిగిలిన 32వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.168కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామన్నారు. ఈ అంశంపై సిఎం సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి సాగునీటి సమస్యను అధిగమించి సస్యశ్యామలం చేస్తామని మంత్రి జయరాం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్‌పిటిసి కిట్టు,కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి భర్త లుముంబా,గ్రామ నాయకులు సిద్ధం రాజారెడ్డి, జయరాముడు,సహదేవ్,ఎంపిడిఓ గౌరీదేవి,సిఐ రామకృష్ణారెడ్డి,ఎస్ఐ భూపాలుడు,ఏఓ సురేష్‌బాబు, ఏపిఎం రమేష్,ఎంఈఓ తిమ్మారెడ్డి, ఈఓపిఆర్‌డి సూర్యనారాయణ, మండల నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి,దివాకర్‌నాయుడు, నిజాల్‌రెడ్డి,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్, నారాయణరెడ్డి,గఫూర్, హనుమంతరెడ్డి,నీలి రాజశేఖర్,వెలమకూరు రామచంద్ర,కబీర్, నరసింహయ్యస్వామి, పల్లెదొడ్డి చంద్రన్న,ప్రతాప్,ఎల్‌కె శ్రీనివాసులు, రామాంజనేయులు, చాప ఈరన్న,రాఘవేంద్ర,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే రాష్ట్రం వైద్యపరంగా ఆగ్రగామి

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వాసుపత్రులకు రోగులు బాటపట్టడంతో ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులు తగ్గుముఖం పట్టారు. గత తెదేపా పాలనలో ప్రజాసంక్షేమాన్ని గాలికివదిలేశారని నాలుగు సంవత్సరాల జగన్ పాలన అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య విద్యా రంగాలను ప్రధానంగా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలో 17 నూతన మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టారని ఫస్ట్‌ఫెస్‌లో ఐదు కళాశాలలకు అనుమతులు రాగ అందులో నంద్యాల మెడికల్ కళాశాల ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైద్య విభాగం జనరల్ సెక్రెటరీ డా.ఆదిమూలపు సతీష్‌కుమార్, అధ్యక్షులు సుబ్బారెడ్డి, కడప ఇంచార్జీ డా.ప్రతాపరెడ్డి, డా.రఫీ, వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సకాలంలో అక్సిజన్ అందక శిశువులు మృతి

(మొదటి పేజీ తరువాయి) ఈక్రమంలో ఇక్కడి వైద్యులు వైద్యసేవలు చేసినప్పటికి ఒకపాప మృతిచెందగా మరోక పాప కండిషన్ సీరియస్‌గా ఉంది. రెండు రోజుల క్రితం నంద్యాల పట్టణానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ రెండు రోజుల క్రితం మాత శిశు కేంద్రంలో ఒకపాపకు జన్మనిచ్చారు. అయితే పుట్టిన చిన్నారి ఆరోగ్యపరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈక్రమంలో పాప కోలుకోలేక మృతిచెందింది. వైద్యసిబ్బంది తమ పాపకు అవసరమైన అక్సిజన్ పెట్టకపోవడంతోనే ఈపరిస్థితి ఏర్పడిందని తల్లి లక్ష్మీదేవి మీడియా ముందు అవేదన వ్యక్తం చేసింది. అంతేకాక విజయబాను అనే మహిళ కూడ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అడబిడ్డను ప్రసవించారు. అయితే పుట్టిన ఈశిశువు కూడ మృతిచెందింది. ఈవిధంగా ఒకేరోజు ముగ్గురు తల్లులకు గర్భశోకం మిగలడంతో పలువురు అందోళన చెందుతున్నారు. ఈవిషయంపై నంద్యాల సూపరింటెండెంట్ ప్రసాద్‌రావు మాట్లాడుతూ తక్కువ బరువుతో, గుండె సక్రమంగా లేకపోవడంతో పాటు వివిధ కారణాలతో ఈ శిశువులు మృతిచెందారని తెలిపారు.

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించండి

(మొదటి పేజీ తరువాయి) వన్ టైం అవకాశాన్ని వినియోగించుకుని వాలంటీర్లు చేసిన తప్పులని సరిదిద్దుకొవాలని, వాలంటీర్లు తప్పులు చేయకుండా సరైన సమాచారాన్ని వారి యాప్ లో అప్లోడ్ చేసే విధంగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జెడ్పి సీఈఓ మానిటర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి జి.ఈ.ఆర్ వివరాలను యాప్‌లో అప్లోడ్ చేయవలసిందిగా ఎస్.ఎస్.ఏ అడిషనల్ పిడిని ఆదేశించారు. 8వ తారీకు సాయంకాలం లోపల మొత్తం విద్యార్థుల వివరాలు యాప్ లో అప్లోడ్ చేసి జి. ఈ .ఆర్ వంద శాతము సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ మండలంలో నైనా విద్యార్థులు బడి, కాలేజీ బయట ఉన్నట్లయితే ఆ మండల విద్యా శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ప్రతి ఇంటికి సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి) భవిష్యత్తులో మరింత మేలు జరగాలంటే సిఎం జగనన్నను మరోసారి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ జిట్టా నాగేష్, పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,తుగ్గలి ఎంపిటిసి రాజు,రామకొండ సుధాకర్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణం రెడ్డి,వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్,కోఆప్షన్ మెంబర్ చాంద్‌భాషా,మారెళ్ల సుధాకర్‌రెడ్డి,లింగన్న,బొంది మడుగుల ఈశ్వర్‌రెడ్డి,అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కురువలను మోసం చేసింది టిడిపి ప్రభుత్వం

ఆదోని రూరల్,ఆగస్టు 5,ప్రభాతవార్త : కురువలను మోసం చేసింది టిడిపి ప్రభుత్వమేనని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెదేపా కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బిటి నాయుడు ఒకసారి నిజానిజాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు. మీ ప్రభుత్వంలో 14ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు కురువలకు ఏం చేశారో మీకు ఏం న్యాయం చేశారో ఒకసారి చెప్పాలని సవాల్ విసిరారు. మీరు గతంలో కురువలను ఎస్‌టిలో చేరుస్తామని మేనిఫెస్టోలో పెట్టి దానిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆన్‌లైన్ మ్యానిఫెస్ తొలగించిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. మీ పార్టీలో కురువలను మీరు ఎంత గౌరవించారో తెలుసుకోవాలన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాదాసి-మాదారి కురువల విషయమై ఆర్డీఓ నుంచి తహశీల్దార్‌కి ఉత్తర్వులు జారీ చేస్తూ జీఓ 53విడుదల చేశారని దాంతో న్యాయం జరుగకపోతే మరలా తన దృష్టికి తీసుకువస్తే న్యాయం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. కురువలను మోసం చేసింది జగన్ కాదు చంద్రబాబేనని అన్నారు. తెదేపా తన ధోరణిని మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ఎస్‌సి వర్గీకరణ జోలికొస్తే కబడ్దార్..

:- మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొలగవల్లి నాగరాజు

ఆలూరు రూరల్,ఆగస్టు 5,ప్రభాతవార్త : భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ చెల్లదని తీర్పును ఇచ్చినప్పటికీ సుప్రీం కోర్టు తీర్పును గౌరవించకుండ ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒక సామాజిక వర్గానికే వత్తాసు పలుకుతున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొలగవల్లి నాగరాజు అన్నారు. వర్గీకరణ అంశంపై పార్టీలు తమ వైఖరిని మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో మాలలు ఓటు ద్వారా సరైన గుణపాఠం చెబుతారన్నారు. దళితులందరు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో ముందుండాలని బిఆర్ అంబేద్కర్ కుల,మతాలకతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి చేయాలని ఏదైతే కోరుకున్నారో ఆ లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఎస్‌సి వర్గీకరణకు ఏ పార్టీ మద్దతిచ్చినా ఆ పార్టీనిఇ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు పెట్టకుండ మాలమహానాడు ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.

'రామ్‌కో న్యాయం చేయకపోతే నాకు ఆత్మహత్యే శరణ్యం'

కొలిమిగుండ్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త : రామ్‌కో సిమెంటు పరిశ్రమ ప్రతినిధుల మాటలు నమ్మి రూ.83లక్షల పెట్టుబడి పెట్టి పనులు చేశానని, బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, రామ్‌కో వారు న్యాయం చేయకపోతే నాకు ఆత్మహత్యే శరణ్యమని కల్వటాల మాజీ సర్పంచ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు వంకదారి రవికుమార్ వాపోయారు. శనివారం కొలిమిగుండ్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లేబర్ వర్క్, నీళ్ల ట్యాంకర్ల పనులు కాంట్రాక్ట్ ఇస్తామని హామీ ఇవ్వడంతో తన విలువైన పొలాన్ని రామ్‌కో పరిశ్రమకు విక్రయించానని, అయితే నాకు వర్కులు ఇవ్వకుండా చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. బిల్లులు అడగడానికి వెళితే తనను వికలాంగుడు అని కూడా చూడకుండా బయటకు గెంటి వేశారని అన్నారు. నన్ను పరిశ్రమ ప్రాంగణంలోకి రాకుండా బయటకు నెట్టి వేశారని, రావాల్సిన బిల్లులు కూడా ఇవ్వక పోవడంతో పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినట్లు వంకదార రవికుమార్ తెలిపారు. రామ్‌కో పరిశ్రమ ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజుతో పాటు, శోభన్‌బాబు, జిఎస్ రవికుమార్, శివకుమార్, రాజబాబు తదితర పది మంది వ్యక్తులపై పిర్యాదు చేయగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. కేసును తప్పుదోవ పట్టించడానికి ఎస్సీ ఎస్టీ కేసుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, పిర్యాదులో ఎక్కడా నేను ఆవిధంగా పెర్కొనలేదని అన్నారు. నాకు జరిగిన అన్యాయం, చీటింగ్, వికలాంగుడిని అని చూడా కుండా అవమానించారన్న విషయాన్నే పిర్యాదులో ప్రస్తావించానని రవికుమార్ పెర్కొన్నారు. ఉన్నతాధికారులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని రామ్‌కో సిమెంట్ పరిశ్రమలో నాకు రావాల్సిన సొమ్మును ఇప్పించాలని కోరారు. లేదంటే నాకు ఆత్మహత్యే శరణ్యమని, దీనికి రామ్‌కో పరిశ్రమ వారే బాధ్యత వహించాల్సి వుంటుందని హెచ్చరించారు. నాకు సంభంధించిన సర్వే నెంబరు-533లో డికెటి పట్టా పొలాన్ని రామ్‌కో పరిశ్రమ వారే ఆక్రమించారని ఆరోపించారు.

నిద్రమత్తులో నిఘా కెమెరాలు.. పట్టించుకునే వారెవ్వరు..!

మద్దికెర,ఆగస్టు 5,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలోని మెయిన్ బజార్ నందు గతంలో ఉన్న ఎస్ఐ మమత గ్రామంలో అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండ ఉండేందుకు నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే గత కొన్ని నెలల నుండి నిద్రమత్తులో నిఘా కెమెరాలు ఊగిసలాడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని పలువురు వాపోతున్నారు. ప్రస్తుతం గ్రామంలో దొంగతనాలు విచ్చలవిడిగా కొనసాగుతుండడంతో షాప్ యజమానులు కొందరు కెమెరాలు ఏర్పాటు చేసుకోగా మరికొందరు మెయిన్ బజార్‌లో ఉన్నాయని ఏర్పాటు చేసుకోలేకపోయారు. ప్రస్తుతం గ్రామంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జాగ్రత్తలు పాటించాలని పోలీసు వారు కరపత్రాలు పంపిణీ చేశారు. కెమెరాలు పనిచేయకుంటే దొంగలు దొంగలు గుర్తించడం ఎలా అసలే పనుల కాలం పంట పొలాలకు వెళుతున్నాం మెయిన్ బజార్‌లో సిసి కెమెరాలు పనిచేయకుంటే ఎలా అని పలువురు చర్చించుకుంటున్నారు.

నవోదయ విద్యాలయంలో చేరుటకు దరఖాస్తులు చేసుకోండి

నంద్యాల విద్య,ఆగస్టు 5,ప్రభాతవార్త : 3024-2024 విద్యామసంవత్సములో నవోదాయ విద్యాలయాల్లో చేరుటకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని డిఈఓ సుదాకరరెడ్డి చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న బనవాసి, ఎమ్మిగనూరు, మండలాల్లో 6వ తరగతి చేచేందుకు కమీషర్ జవహర్ నవోదయ విద్యాలయ సమితి నొయిడ్ వారు నిర్వహించే ప్రవేష పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ విద్యా సంవత్సరము 2023-2024లో 5వ తరగతి చదువుతున్న అర్హత గల విద్యార్థిని విద్యార్తులు అన్‌లైన్ ద్వారా ఈ నెల 10వ తేది వరకు దరఖాస్తు చేసపుకోవాలని డిఈఓ చెప్పారు. ఎటువంటి రుసుము లేకుండా వెబ్ సైట్‌ద్వారా రిజిస్ట్రేషన్ చేయించవలసిందిగా అన్ని మండలాల యంఈఓలకు అదేశాలు జారీ చేశారు.

చంటి బిడ్డలకు తల్లిపాలే శ్రేష్టము-డా. రవికృష్ణ

నంద్యాల,విద్య,ఆగస్టు 5,ప్రభాతవార్త : మన చండి బిడ్డలకు డబ్బా పాలు కంటే తల్లిపాలే ఎంతో శ్రేష్టమని డాక్టరు రవికృష్ణ చెప్పారు. శనివారము ఐఎంఏ మహిళా విభాగము లయన్స్ క్లబ్ అధ్వర్యంలో తల్లి పిగలవారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలు క్లబ్ అధ్యక్షలు సుదాకరరెడ్డి అధ్యక్షతన ,నెవాటి అసుపత్రి నిర్వాహకులు డాక్టరు వినోద ఐఎంఏ మిషన పింక హెల్త్ కార్యదర్శి డాక్టరు అరుణకుమారి సౌజన్యముతో నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు రవికృష్ణ, జిల్లా వైద్యవిదాన పరిషత కోఅర్డినేటరు నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టరు జఫరుల్లాఅసుపత్రి స్త్రీ,ప్రసూతి విభాగ అదిపతి డాక్టరు పద్మజ, చిన్నపిల్ల విభాగాదిపతి డాక్టరుఅరుణజ్యోతిలు ప్రసగించారు. ఈసందరడాక్టరు రవికృష్ణ మాట్లాడుతూ చింటి బిడ్డలుకు డాబ్బా పాలు పట్టడము మానితల్లి పాలు పట్టడము ప్రతి తల్లి అలవాటు చేసుకోవాలని కోరాఉ. ఈకార్యక్రమంలో ఐఎంఏ కోశాతికారి డాక్టరు పనిల్ ,లయన్స్ క్లబ్ కకార్యదర్శి సోమేశుల నాగరాజు,కోశాదికారి మామిళ్ల నాగరాజు, అయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కసెట్టి చంద్రశేఖరు, సభ్యులు మేడా చంద్రశేఖరు,పాల్గొనగా 200మంది గర్భిణీ స్త్రీలు వారికి పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.,

సర్దుబాటు జరిగిన ఉపాద్యాయులకు జీతాలు చెల్లించండి

నంద్యాల,విద్య,ఆగస్టు 5,ప్రభాతవార్త : బదిలీలు, పదోన్నతుల ద్వారా ంరఅపోర్షన్ ద్వారా సర్దుబాటు జరిగిన ఉపాద్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలిన అంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేఫషన్ నంద్యాల రెవెన్యుకార్యాలయం జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అధ్వర్యంలో వద్ద దర్నా చేపట్టారు. ఈసందర్భముగా జిల్లా కార్యదర్శి కెవిశివయ్య మాట్లాడుతూ గత జూన్ నెలల్లో జివో నెంబరు 47 ద్వారా సుమారు 55000 మంది ఉపాద్యాయులకు బదలీలు.పదోన్నతులు జరిగాయని చెప్పారు. వీరిలో అనేక మంది రీఅపోర్షన్ ద్వారా సరుద్బగటు చేయబడ్డారనా న్నారు. వందలాది పాఠశాలల్లో హెడ్మాస్టర్ పోస్టు రద్దు చేయబడిందన్నారు.అ పాటశాల్లో పని చేస్తున్న ఉపాద్యాయులకు నెలవారి జీతాలు కూడా చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎంఈఓ 2 పోస్టులు మంజూరు చేసి నియమాంకాలు చేపట్టడము జరిగిందని వారికి కూడా రెండు నెలలుగా జీతాలు చెల్లించక పోవడము చాలా దురదుష్టకరమని చెప్పారు. సుమారు రెండు నెలల నుండి ప్రభుత్వంపై సమస్యలను పరిస్కరించక పోవడము ప్రభుత్వం యొక్క నిర్లక్షాన్నికి అద్దం పట్టుతున్నదని చెప్పారు. కావున ప్రభుత్వం వెంటనే క్యాడర్‌స్టెంత్ అప్డేట్ చేసి పోజిషన ఐడిని కేటాయించిజీతాల సమస్యలను పరిస్కరించాలని డిమాండు చేశారు .

లక్ష్మమ్మ సుబ్బలక్ష్మమ్మల మృతికి బిసి ఇందీరారెడ్డి సంతాపం

బనగానపల్లె రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త: మండలంలోని జిల్లెల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మేకల రామాంజనేయులు మాతృమూర్తి మేకల లక్ష్మమ్మ (75) అకాల మరణం చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ బిసి జనార్ధన్‌రెడ్డి సతీమణి బిసి ఇందీరారెడ్డి శనివారం జిల్లెల గ్రామానికి చేరుకొని లక్ష్మమ్మ బౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారికికుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు చిదిగే పెద్ద ఈరన్న భార్య సుబ్బలక్ష్మమ్మ (75) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులుసమాచారం అందించడంతో ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చేరుకొని మృతురాలి బౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బిసి మండల అధ్యక్షుడిగా నాగప్ప

హొళగుంద,ఆగస్టు 5,ప్రభాతవార్త : బిసి సంఘం మండల అధ్యక్షుడిగా నాగప్పను ఎన్నుకున్నట్లు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుడిసె శివన్న తెలిపారు. శనివారం హొళగుందలోని ఎల్‌ఎల్‌సి గెస్ట్‌హౌస్‌లో బిసి మండల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గుడిసె శివన్న మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులాలలో కుల గణన చేపట్టి బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. దేశంలో ఆంధ్ర రాష్ట్రంలో బిసిలు పెద్దఎత్తున ఉన్నప్పటికీ బిసిలకు తగు న్యాయం చేయడంలో అన్ని పార్టీలు విఫలమవుతున్నాయన్నారు. బిసి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా మేలిగిరి మల్లికార్జున, మండల అధ్యక్షుడిగా బోయ నాగప్ప,ఉపాధ్యక్షుడిగా వెంకటేష్,మార్లమడికి చంద్ర,ప్రధాన కార్యదర్శిగా శివన్న,వెంకోబ,సహాయ కార్యదర్శులుగా రాఘవేంద్ర,రమేష్, కార్యవర్గ సభ్యులు సోమిరెడ్డి,మల్లి,వీరప్ప,ఎర్రిస్వామి,తిక్కన్న,పాండు,రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలు తమ సత్తాచాటాలని తెలిపారు.

చంద్రబాబుపై రాళ్లదాడికి యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలి

తుగ్గలి,ఆగస్టు 5,ప్రభాతవార్త : అన్నమయ్య జిల్లా పుంగలూరు నియోజకవర్గం అంగళ్లులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటన అడ్డుకునేందుకు రాళ్లదాడికి యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు,బిసి సెల్ మండల అధ్యక్షులు జొన్నగిరి సంఘాల కృష్ణలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనను వైసిపి కార్యకర్తలు అడ్డుకునేందుకు ప్రయత్నించడం చాలా దుర్మార్గమన్నారు. దీంతో పుంగనూరులో జరిగిన విధ్వంసాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అలాగే టిడిపి నేతలపై వైసిపి అల్లరి మూకలతో దాడికి ఒడికట్టడం సిగ్గుచేటన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై వైసిపి చేసిన దాడి అని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వల్లే వెంకటేశ్వర్లు,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్,మల్లీ తదితరులున్నారు.

టంగుటూరు పెద్దమ్మ తల్లికి రూ.50వేలు విరాళం

బనగానపల్లె, ఆగస్టు5, ప్రభాతవార్త: మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి బనగానపల్లె పట్టణానికి చెందిన కీ.శే.డాక్టర్ సంజీవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు రూ.50వేలు విరాళం అందించినట్లు ఆలయ కమిటీ వారు శనివారం తెలిపారు.కీ.శే.డాక్టర్ సంజీవరెడ్డి,సుబ్బలక్ష్మమ్మ దంపతుల కుమారుడు డాక్టర్ మల్లికార్జునరెడ్డి ఆయన సతీమణి డాక్టర్ మాధవి దంపతులు వారి కుటుంబ సభ్యులు నాగసంజీవరెడ్డి,సంజీవ షర్మిల టంగుటూరు శ్రీ పెద్దమ్మ తల్లి నిత్యాన్నదాన భవన నిర్మాణానికి తమ వంతుగా ఈ విరాళం అందించినట్లు వారు తెలిపారు.ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు వారికి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు

శాశ్వాత భవనాలు నిర్మించాలి..పిడిఎస్‌యు డిమాండ్

ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 05 ప్రభాతవార్త: సాంఘీక సంక్షేమ హస్టలకు శాశ్వత భవనాలు నిర్మించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు డిమాండ్ చేశారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘీక సంక్షేమ హస్టళ్లకు మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైయిందన్నారు. అదేవిధంగా సంక్షేమ హస్టళ్ల పాత భవనాలు పూర్తిగా శిథిలావస్థలో చేరుకోవడంతో ప్రస్తుతం అద్దె భవనాల్లో విద్యార్థులకు మెనూ పాటించకుండా వార్డెన్లు విద్యార్థుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ధరలకు అనుగుణంగా క్లాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్ష లో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ నాయుడు, మహేష్, కాశీం, రఘు, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబుపై రాళ్ళదాడి

పెద్దకడబూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త: సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత చందబాబుపై వైసిపి నాయకులు కార్యకర్తలు ఓటమి భయంతోనే రాళ్ళదాడికి పాల్పడ్డారని టిడిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర నాయకులు బొగ్గుల యోసేపు,టౌన్ కార్యదర్శి మీసేవ అంజనేయులు విమర్శించారు.శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమలో చంద్రబాబునాయుడుకు వస్తున్న ప్రజాదరణ చూసి వైసిపి నాయకులకు భయం పట్టుకుందని దీనిని జీర్ణించుకోలేక చంద్రబాబుపై పుంగనూరులో వైసిపి అల్లరి మూకలు దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

కిశోరు బాలికలు వ్యక్తిగత శుబ్రతను పాటించండి

కోవెలకుంట్ల,అగస్టు 5,ప్రభాతవార్త : యుకత వయస్సులో ఉన్న కిశోరుబాలికలు వ్యక్తిగత శుబ్రతను ఖచ్చితంగా పాటిస్తేనే వ్యాదులు ప్రభలకుండా నివారించుకోవడానికి అవకాశము ఉంటుందని సంజామల కమ్యునిటి హెల్త్‌అఫసీరు సుబ్బమ్మ అన్నారు. శనివారము స్థానిక చైల్డు ఫండ్ కార్యాలయంలో కిశోరుబాలికలకు వ్యక్తిగత శు బ్రతపై అవగాన కార్యక్రమము కోఅర్డినేటరు ఖాదరుబాష నేతృత్వంలో నిర్వహించారు ఈశిక్షణకు దత్తత గ్రామాలైన వెలగటూరు, బిజినవేముల, పెద్దకొప్పెర్ల చిన్నకొప్పెర్ల, సంజామల ముదిగేడు, కమలపురి ఇల్లూరు కొత్తపేట గ్రామాలకు చెందిన కిశోరుబాలికలు హాజరు అయ్యారు,వారిని ఉద్దేశించి కమ్యునిటి హెల్త్ అఫసీరు సుబ్బమ్మ మాట్లాడుతు భగవంతుడు కేవలము స్త్రీకు మాత్రము పిరియడ్ వచ్చేవిదగము సృష్టించాడని చెప్పారు.అందువ వల్ల నెల నెల వచ్చే పిరియడ్ విషయాలపట్ల అవగామణ పెంచుకుంటే వ్యక్తిగత శుబ్రతను పాటించడానికి వీలు కలుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మహేష్, చెన్నయ్య, వుశేని సిబ్బంది పాల్గొన్నారు.

పౌర్ణమినాడు అన్ని పంచాయితీలో రెండుదేవాలయాల్లో పూజలు చేయించాలి

కోవెలకుంట్ల,అగస్టు 5,ప్రభాతవార్త : ఈ ఏడాది అగస్టు నెల అదిక మాసము కావడముతో రెండు పౌంర్ణమిలు వస్తున్నాయని అందులో అన్ని పంచాయితీలోని కనీసము రెండు దేవాలయాల్లో పూజలుచేయించాలని సమతాసేవాఫౌండేషన్ తీర్మాణించింది.శనివారము స్థానిక పాండురంగస్వామి దేవాలయంలో సమతా సేవా పౌండేషన్ సభ్యులు సమావేషము నిర్వహించారు ఈసందర్భముగ ఈ మాసములో చేపట్టాల్సిన సేవాకార్యక్రమాల గురించి చర్చించారు.ఇందులో ఈమాసము అదిక మాసము కావడము వల్ల రెండు పౌర్ణమిలు వచ్చాయిని చెప్పారు. ఈ రెండు రోజులు అన్ని పంచాయితీల పరద

వైకాపా నాయకులు ఓర్చుకోలేకనే దాడులు చేస్తున్నారు

దేవనకొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఆటవిక రాజ్యమేలుతుందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభలకు ప్రజల నుంచి వచ్చే స్పందనను చూసి ఈ వైసిపి నాయకులు ఓర్చుకోలేకనే దాడులు చేస్తున్నారని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెదేపా మండల నాయకులతో కలిసి సమావేశం ఏర్పాగు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న పుంగనూరులో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులకు ఎవ్వరు భయపడరని ఇలాంటి దాడులను ఎదుర్కొవడానికి తెదేపా సిద్దంగా ఉందన్నారు. ఇలాంటి దాడులకు వైసిపి నాయకులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు బడిగింజల రంగన్న, ఉచ్చిరప్ప, రామరావునాయుడు, మల్లయ్య, వీరేష్, మాలిక్, మల్లికార్జునగౌడ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య, తెలుగు యువత నాయకులు రాజాసాహెబ్, రాజశేఖర్‌గౌడ్, డీలర్ బండ్లయ్య, నాగరాజుగౌడ్, మస్తాన్, ఐ టిడిపి నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

ఆదోని రూరల్,ఆగస్టు 5,ప్రభాతవార్త : పొలం తగాదా విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు ఎస్ఐ గోపాల్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని బైచిగేరి గ్రామానికి చెందిన నాగేంద్రస్వామికి అదే గ్రామానికి చెందిన దాయాదులైన బెస్త రమేష్ ఇరు వర్గాలకు బైచిగేరి గ్రామ సర్వేనంబర్ 46భూమిపైన ఇరువురికి భూవివాదం ఉన్నందున సదరు విషయంలో ఇరువర్గాలు ఉదయం 8గంటలకు పొలం దగ్గర గొడవ పడినట్లు తెలిపారు. ఈ ఘర్షణలో ఇద్దరికి గాయాలైనట్లు తెలిపారు. నాగేంద్రస్వామి ఫిర్యాదు మేరకు ఓంకార్, గిడ్డయ్య, రమేష్, హనుమంతు, మల్లికార్జున, శంకరప్పలపై మరియు బెస్త రమేష్ ఫిర్యాదు మేరకు రాఘవేంద్ర, శేషాద్రి, నాగేంద్ర, చిన్న తిక్కన్నలపై ఇరువర్గాలపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

7న జరిగే ఆశావర్కర్ల ధర్నాను జయప్రదం చేయండి

నందికొట్కూరు,ఆగష్టు 4,ప్రభాతవార్త: ఈ నెల 7వ తేదీన ఆశావర్కర్ల సమస్యల సాధనకై నంద్యాల కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి తెలిపారు. శనివారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం కార్మికులకు ఇవ్వడంలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఆశావర్కర్లు గర్భిణీలకు, పౌష్టికామారం పంపిణి చేస్తు సేవలు అంధిస్తున్నారని, అలాంటి వారిపై రాజకీయ వేధింపుల వల్లల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనం రూ.26వేలు ఇవ్వాలని అలాగే ఈఎస్ఐ,పిఎఫ్‌తో పాటు రూ.5లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలని అన్ని సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు శంకర్‌నాయుడు, షేక్షావలి, రాముడు, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

తుగ్గలి,ఆగస్టు 5,ప్రభాతవార్త : అంగన్‌వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని తుగ్గలి, పగిడిరాయి వైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, హరితలు అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంఆర్‌సి భవన్ నందు ఎంఈఓ-2 రమా వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో ఆల్బెండజోల్ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10,17వ తేదీల్లో రెండోవిడత నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా తుగ్గలి, పగడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో 1 నుండి 19సం॥లలోపు చిన్నారులందరికి ఆల్బెండజోల్ టాబ్లెట్లను వేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్రలు ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్‌వాడిలకు వైద్య సిబ్బంది అందచేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ టాబ్లెట్లను చప్పరించి మింగాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకట్రామయ్య, బండయ్య తదితరులున్నారు.

సర్వే సమయంలో రైతులు పొలాలవద్ద ఉండాలి

52-బసాపురం(మంత్రాలయం),ఆగస్టు 5,ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ సర్వేయర్లు పొలాలను రీ-సర్వే చేసే సమయంలో రైతులు తమ పొలాలవద్దే ఉండాలని వైసిపి మండల కన్వీనర్ గుర్రెడ్డి భీంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో నిర్వహించిన మీ భూమి-మా హామీ కార్యక్రమంలో భాగంగా సమగ్ర రీ-సర్వే గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములను సర్వేచేసే సమయంలో దగ్గర ఉండి పొలం సరిహద్దులను చూసుకోవాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలన్నారు. అధికారులు మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తారని తెలిపారు. కాబట్టి రైతలందరూ గమనించుకొని తమ పొలాలవద్ద తప్పకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అబ్దుల్ వాహిద్, హరికృష్ణ, శేఖర్‌నాయక్ సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

పత్తికొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త : పట్టణంలోని వికె ఆదినారాయణరెడ్డి కాలనీ నందు నివాసముంటున్న పోచిమిరెడ్డి సేవాదళ్ కుటుంబంలో సభ్యుడైన లింగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న పోచిమిరెడ్డి మురళీధర్ రెడ్డి మృతుడి కుటుంబం అవసరాల నిమిత్తం రూ.5వేలను వారి కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ పోచిమిరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా సంస్థ ఆదుకోవడానికి సిద్దంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అనిత, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

లక్షలు వెచ్చించినా నాసిరకమే

మద్దికెర,ఆగస్టు 5,ప్రభాతవార్త : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతిఒక్క శాఖను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రతిగ్రామానికి రోడ్డు ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెస్తే కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారు కానీ నాణ్యమైన రోడ్లు నిర్మించలేకపోయారు. వివరాల్లోకి వెళితే మద్దికెర, బురుజుల గ్రామాల మధ్య తారురోడ్డు ప్యాచ్ వర్క్ కొరకు ప్రభుత్వం రూ.36లక్షల వెచ్చించగా ప్యాచీల వర్క్ చేసి నెలలు గడవకముందే చీలికలు ఏర్పడ్డాయి. 36లక్షలకు 36ప్యాచీలు కూడా వేయకుండ నాసిరకంగా పనులు చేయడంతో ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి త్వరగా రోడ్డు వేయాలని లేనియడల ప్రమాదాలు ఉద్భవించే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు.

నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో.. అభివృద్ధి నిల్..అరాచకాలు ఫుల్..!

ఆదోని,ఆగస్టు 5,ప్రభాతవార్త : నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి నిల్ అరాచకాలు ఫుల్ అని టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి గడ్డ ఫకృద్దీన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పుంగనూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుపై వైసిపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాళ్లదాడి చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. తెదేపా అధినేత చంద్రబాబు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులపై యుద్ధభేరి ప్రకటించి తెదేపా హయాంలో మంజూరు చేసిన సాగు, తాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసి వైసిపి పాలనలో ఇప్పటికి దాదాపు నాలుగున్నరేళ్లు పూర్తి కావస్తున్నా ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కమీషన్లు దండుకుని రాయలసీమతో పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. చంద్రబాబుపై రాళ్లదాడి చేయించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నేటి నుండి టైం దగ్గర పడిందని ఇప్పటి నుండి టైంలెక్కపెట్టుకో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నీ జీవితంలో నీవు చేసిన అతి పెద్ద తప్పు ఇదే అయ్యేవిధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

హొళగుంద,ఆగస్టు 5,ప్రభాతవార్త : పాఠశాలలో చదివే విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిడిఓ రాధా అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివార్మింగ్ మాత్రల సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. 1 నుండి 19సం॥లలోపు ఉన్న విద్యార్థులకు తప్పనిసరిగా డి వార్మింగ్ మాత్రలు వేయించాలన్నారు. ఈనెల 10నుండి పాఠశాలలో నిర్వహించే సమావేశంలో వైద్యం గురించి సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే పిల్లలపై శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షీభారాణి, ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరటి కోళ్లు పంపిణీ

దేవనకొండ,ఆగస్టు 5,ప్రభాతవార్త : దేవనకొండ మండలంలో 100యూనిట్లు పెరటికోళ్లు పంపిణీ చేసినట్లు జడ్‌పిటిసి రామకృష్ణ, మండల కన్వినర్ మల్లికార్జునలు తెలిపారు. శనివారం ఏఓ సురేష్‌బాబు ఆద్వర్యంలో స్థానిక స్త్రీశక్తి భవనం నందు పెరటికోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక యూనిట్ ధర రూ.3250లు అని ఇందులో 8పెట్టెలు, 3పుంజులు ఉంటాయన్నారు. మన ఆరోగ్య రీత్య పెరటి కోళ్లు పెంచుకుని వాటి ద్వారా వచ్చే గుడ్లు, వాటి మాంసం తింటే మంచిదన్నారు. మన ఆరోగ్యం కూడా బాగుంటుందని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్, హెచ్‌డిసిసి నరసన్న, జిసిసిలు మధు, స్వామన్న, అకౌంటెంట్ శివ, విఓఎలు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

7న చలో తిరుపతిని జయప్రదం చేయండి

ఆలూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త : ఏపి స్ట్రగుల్ కమిటీ ఆద్వర్యంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించబోయే చలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం వారు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు కాంట్రాక్ట్ కార్మికులకు సిఎం జగన్ ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినా అమలు చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యుత్ ఉద్యోగులకు 45శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పీస్ రేటు విధానం కింద పనిచేస్తున్నటువంటి కార్మికులకు పీస్ రేటు రద్దు చేసి కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈపిఎఫ్ నుండి జిపిఎఫ్ అమలు చేయాలనే ప్రధానమైన డిమాండ్లతో స్ట్రగుల్ కమిటీ ఏర్పడిందన్నారు. చలో తిరుపతి కార్యక్రమానికి విద్యుత్ సంస్థలో ఉన్న విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమస్యలన్నీ ఈ నెల 7వ తేదీ లోపు పరిష్కరించకపోతే సమ్మెలకు వెళ్లి రాష్ట్రాన్ని అంధకారం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రప్ప, కాలప్ప, బసవన్నగౌడ్, కెఎన్ బాబు, గని, గోపాల్, నాగరాజు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

హొళగుందలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

హొళగుంద,ఆగస్టు 5,ప్రభాతవార్త : కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీకి గుజరాత్ కేసు విషయంలో ఊరట లభించడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా ఆద్వర్యంలో శనివారం నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ 2019నాటి పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి రెండేళ్ల పాటు శిక్ష విధిస్తూ గుజరాత్‌లోని సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై దేశ అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం స్టే విధించి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని తద్వారా లోక్‌సభ సభ్యత్వం మళ్లీ పొందడానికి రాహుల్‌గాంధీకి అవకాశం లభించిందన్నారు. ఈ తీర్పుతో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి రాహుల్‌గాంధీకి అడ్డంకులు తొలగిపోవడంతో ఆల్‌ఇండియా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేదలకు రూ.6వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే రైతురుణమాఫీ రూ.6లక్షల వరకు చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పడం జరిగిందన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమన్నారు మల్లేషప్ప, పార్వతమ్మ, పరసప్ప, గిడ్డప్ప, గుంతకల్ ఈరన్న, లస్కర్ నాగరాజు, వెంకటేష్, చెన్నప్ప, వసంతమ్మ, గంగమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నుళిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నంద్యాల హాస్పటల్, ఆగష్టు 5, ప్రభాతవార్తః నుళిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ జిల్లా ఇంచార్జీ కో-ఆర్డినేటర్ డా.కాంతారావు నాయక్, జిల్లా ఇంచార్జీ ఇమ్యునైజేషన్ అధికారి డా.మల్లిఖార్జునరెడ్డి శనివారం జాతీయ నుళిపురుగుల నిర్మూలన కార్యక్రమం గోడ పత్రికను అవిష్కంచారు. ఈసందర్భంగా ఆగష్టు 10న నిర్వహిస్తున్న నుళిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా 1-19సంవత్సరాల వయసు వారికి అల్ బెండోజోలు 400 మి.గ్రా మాత్రల పంపిణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఆర్ వెంకటరమణ అధ్వర్యంలో కార్యక్రమాన్నినిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో అల్‌బెండోజోలు మాత్రలకు 1- 19 సంవత్సరాల వయసు మొత్తం 4,06,219 మంది లబ్దిదారులుగా గుర్తించామన్నారు. ఈమాత్రలు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు, నర్సింగ్, సాంకేతిక విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు అందరికి ఆగష్టు 10న మధ్యాహ్నం భోజనం తరువాత మింగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డా.భరత్, డిపిఎం నజ్నీజ్, డిఎస్ఓ సుజాత, ప్రొగ్రాం సిబ్బంది శివరాం, వెంకటరమణలు పాల్గొన్నారు.

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుపై దాడిని ఖండించిన టిఎన్ఎస్ఎఫ్

కర్నూలు విద్య, ఆగష్టు 5, ప్రభాతవార్తః ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరు, అంగళ్లులో జరిగిన సంఘటనలకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పోలీసులే బాధ్యత వహించాలని టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బొగ్గుల ప్రవీణ్ పేర్కొన్నారు. నారా చంద్రబాబుతో పాటు టిడిపి శ్రేణులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా, చంద్రబాబు ఒక ప్రతిపక్ష నేతగా, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని తన సొంత జిల్లాలో పర్యటిస్తే ఇలాంటి దాడులకు పాల్పడతారా అసలు చంద్రబాబు జిల్లాలో పర్యటిస్తే మీకేందుకంత భయం, ఇలాంటి దాడులకు టిడిపి శ్రేణులు భయపడే ప్రసక్తిలేదన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపే రోజులు దగ్గరలో ఉన్నాయని పేర్కొన్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని జడ్‌ప్లస్ భద్రత ఉన్న ప్రతిపక్ష నేత రాష్ట్రంలో పర్యటించే పరిస్థితి లేదంటే ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. టిడిపి కార్యకర్తలపై వైసీపీ నాయకులు దాడులు చేస్తుంటే పోలీసులుచూసి చూడనట్లు వ్యవహరిచారని విమర్శించారు. వైసీపీ అరాచకాలకు తెలుగుదేశం పార్టీ బెదిరే సమస్య లేదంటూ ఘాటుగా హెచ్చరించారు.

ఎల్ఎల్‌సి నుండి రాయల చెరువుకు సాగునీరు విడుదల

పెద్దకడబూరు,ఆగసన్టు 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఉన్న రాయల చెరువుకు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి సహకారంతో శనివారం చిన్నతుంబళం వైసిపి నాయకులు చిన్న వీరేష్, ఇస్సాకు, మహదేవ, కడబూరి, లక్ష్మణ్ణలు లస్కర్ గులాంతో కలిసి ఎల్ఎల్‌సి కాలువ నుండి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతుంబళం రాయల చెరువు నుండి చెరువు కిందఉన్న 9 గ్రామాలకు సంబంధించి 1050 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రైతుల అవసరాల మేరకు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి ఆదేశాల మేరకు సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలన్నారు.

మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంతోనే పండ్ల మార్కెట్‌లో అగ్నిప్రమాదం

నంద్యాల టెక్కె, ఆగస్టు 05, ప్రభాతవార్త: మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం, భద్రతాచర్యలు తీసుకోకపోవడంతో పాటు అపరిశుభ్రతతోనే నంద్యాల మార్కెట్‌లో అగ్నిప్రమాదం చోటుచేసకుందని వెంటనే ప్రభుత్వం వ్యాపారస్తులను ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ, అనుబంధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అగ్నిప్రమాదం జరిగిన పండ్ల మార్కెట్‌ను పరిశీలించిన అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్‌లు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్‌కు మార్కెట్ నుండి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ మార్కెట్‌లో భద్రతా చర్యలు చేపట్టడంలో లేదన్నారు. మార్కెట్‌లోని షాపుల ద్వారా బాడుగల రూపంలో లక్షలాది రూపాయాలు వసూలు చేస్తున్నా మార్కెట్‌లో పరిశుభ్రత, భద్రత చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. కోటిరూపాయాలకు పైగా నష్టం జరిగినా మున్సిపల్ కమిషనర్, అధికారులుగాని ఇంతవరకు పరిశీలించకపోవడం చూస్తే ఎంత నిర్లక్ష్య ధోరణితో ఉన్నారో అర్థమవుతుందని అన్నారు. రాత్రి వేళల్లో మార్కెట్ పరిసరాలు తాగుబోతులుగా అడ్డాగా మారినా పోలీసు అధికారులు దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని మార్కెట్ ప్రాంత అభివృద్ధికి చొరవ చూపి అగ్నిప్రమాదంలో నష్టపోయిన వ్యాపారస్తులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. పండ్ల మార్కెట్‌ను పరిశీలించిన వారిలో సీపీఐ పట్టణ కార్యదర్శి జి.సోమన్న, సీపీఐ పార్టీ అనుబంధ ప్రజాసంఘాల నాయకులు ఎ.సుబ్బరాయుడు, బాలకృష్ణ, డి.శ్రీనివాసులు, ఖలీల్‌బాషా, మాబాషాలు ఉన్నారు.

ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థిని

వెలుగోడు,ఆగష్టు 4,ప్రభాతవార్త: స్తానిక లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థిని జె.స్నేహాలతారెడ్డి ట్రిపుల్ ఐఐటిలో సీటు సాధించినట్లుగా కరస్పాండెంట్ డా.యం.యఫ్.ఇమ్మానియేలు తెలిపారు. తమ విద్యార్థిని 10వ తరగతి లో వెలుగోడు మండల టాపర్‌గా నిలిచిందని, ప్రస్తుతం ట్రిపుల్ ఐటి సాధించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఆమె అభినంధించారు.

వేసిన పంట నాశనం చేశారు

మద్దికెర,ఆగస్టు 5,ప్రభాతవార్త : మండల పరిధిలోని బురుజుల గ్రామానికి చెందిన పులికొండ గత ఐదేళ్ల నుండి భూమి సాగు చేసుకుంటున్నాడు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రూ.70వేలు వెచ్చించి ఉల్లిపంట వేయగా గుర్తుతెలియని దుండగులు ఆ పంటను నాశనం చేయడం జరిగిందని భాదిత రైతు పులికొండ శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భూమి సాగు చేసుకుంటున్నందుకు గిట్టని వారు ఈ పని చేసి ఉంటారన్నారు. ఈ భూమి యజమాని రామాంజనేయులుకు రూ.4లక్షలు అప్పుగా ఇవ్వగా తిరిగి ఇవ్వకపోగా అనారోగ్యంతో మృతిచెందాడని తెలిపారు. అప్పటి నుండి ఈ భూమిని నేను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానన్నారు. ఈ పొలం కోసం జయప్రకాష్, జయన్న, ఆనంద్, శంకర్ వీరందరు నన్ను గత కొన్నిరోజుల నుండి వివిధ వీధుల్లో కులం పేరుతో దూషించుకుంటూ తిరుగుతున్నారని తెలిపారు. వారిపైనే నాకు అనుమానం వ్యక్తం అవుతుందని వారిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేయాలని ఎస్ఐకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

వైఎస్సార్ పౌష్టికాహార కిట్ల పంపిణీ

చాగలమర్రి,ఆగస్టు5,ప్రభాతవార్త: స్థానిక చాగలమర్రి గ్రామంలో వైఎస్సార్ పౌష్టికాహార కిట్లను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ శనివారం పంపిణీ చేశారు. స్థానిక బుగ్గ రస్తా వీధిలో 5వ అంగన్‌వాడీ సెంటర్ నందు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణీలకు, బాలింతలకు పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షాహిదా, వార్డుమెంబర్ మాన్‌పూర్, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

దీక్షలకు అనుమతులు ఇవ్వండి

- తహశీల్దార్‌కు వినతిపత్రం

బేతంచెర్ల,ఆగస్టు5,ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 7,8 తేదిల్లో జిల్లాలోని కలెక్టరేట్ల వద్ద చేపట్టే నిరసన దీక్షల్లో పాల్గొనేందుకు వీఆర్ఏలకు అనుమతులు ఇవ్వాలని వీఆంఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.నగేష్, మండల అధ్యక్షులు బాషాల ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్ట

వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

చాగలమర్రి,ఆగస్టు5,ప్రభాతవార్త: స్థానిక చాగలమర్రి పట్టణంలోని ఎంపిడివో సమావేశ కార్యాలయ భవనంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది.ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టి ప్రభుత్వానికి,ప్రజాప్రతినిధులకు మంచి పేరు తీసుకురావాలని మండల అధికారులకు,సిబ్బంది ఎంపిపి వీరభద్రుడు సూచించారు.శనివారం ఎంపిపి వీరభద్రుడు అధ్యక్షతన ఎంపిడివో మహబూబ్ దౌలా ఆద్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయా మండల అధికారులతో అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు.మండలంలోని గ్రామ పంచాయతీలలో సర్పంచులు శానిటేషన్,తాగునీరు,పరిశుభ్రత,డ్రైనేజీల కోసం ఖర్చుచేసి నిధులను వెంటనే చెల్లించాలని గ్రామాల సర్పంచ్‌లు అధికారులను నిలదీశారు.అనంతరం డీవనిపెంట గ్రామ సర్పంచ్ బాలీశ్వరరెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ పంచాయతీల్లో సర్పంచులు గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని 15వ ఆర్థిక సంఘం నుండి డీవనిపెంట పంచాయతీకి రూ.1,66,103ల నిధులను కేటాయించిందని ఈ నిధుల్లో గ్రామాల్లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్లకు ఆరు నెలల జీతాలు ఇవ్వాలని అధికారులు ఆదేశించారన్నారు.ఆరునెలల జీతాలు రూ.1.45లక్షలు వారికి పోతే మిగిలిన రూ.16వేలతో గ్రామ పంచాయతీలో ఎంతవరకు పనులు చేయగలమని ఆయన ప్రశ్నించారు.తాను ఇంతవరకు పంచాయతీకి రూ.10లక్షలు ఖర్చు చేశానని ఆ బకాయిలు చెల్లించకుండా పంచాయతీల్లో మళ్లీ పనులు చేయాలంటే ఎలా చేస్తామని ప్రశ్నించారు.ఈ విషయం పై మండల అధికారులు స్పందించి నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు.వీటి పై చర్చ జరిపి బకాయిలు చెల్లించకుంటే తాము ఎవ్వరం అభివృద్ధి పనులు చేయలేమని స్పష్టం చేశారు.అలాగే వర్షాకాలం ప్రారంభమైందని చిన్నపాటి వర్షాలకే రోడ్ల పై వర్షపు నీరు నిలిచి దోమలు అధికమవుతున్నయన్నారు.వెంటనే గ్రామాల్లో రోడ్లు,పారిశుద్ధ్యానికి,డ్రైనేజికి కావాల్సిన నిధులను కేటాయించాలని ఆయన అధికారులను కోరారు.జగనన్న గృహ నిర్మాణంలో భాగంగా గృహాలు నిర్మించుకునే లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.35వేలు చొప్పున 185 మంది లబ్దిదారులకు నిధులు మంజూరైనట్లు సీసీ నాగరాజు తెలిపారు.పంచాయ తీరాజ్ ఏఈ కొండారెడ్డి మాట్లాడుతూ మండలంలో 17 సచివాలయ భవ నాలు మంజూరయ్యాయని,ఇప్పటి వరకు 7 సచివాలయ భవనాలు పూర్తిగా మూడు ప్రారంభదశలో ఉన్నాయన్నారు.గొడిగనూరు,చిన్నవంగలి, చాగల మర్రిలో మూడు సచివాలయాల భవనాలు రద్దు అయ్యాయన్నారు. చాగల మర్రిలో కోటి రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ మండలంలో కుష్ఠు వ్యాధి పై సర్వే నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు ముగ్గురు కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు. వ్యవసాయం,సాగు,తాగునీరు పై అధికారులు నివేదికలను అందజేశారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి,ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి,వెంకటరాముడు, ఫయాజ్, నరసింహుడు, తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంఈవో అనురాధ, ఈవోపీ ఆర్డీ సుదర్శన్‌రావు, ఏఈలు షాజహాన్,షఫివుల్లా,జగ్గయ్య,పశువైద్యాధికారి సాయి బాబా,అటవీశాఖ అధికారి పెద్దన్న,వివిధ శాఖల అధికారులు,వీఆర్వోలు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని ఆళ్లగడ్డ

చాగలమర్రి,ఆగస్టు5,ప్రభాతవార్త: ఆళ్లగడ్డ తాలుకాలో పూర్తిగా అభివృద్ధి కుంటు పడిపోయిందని ఆళ్లగడ్డ బీజేపీ ఇన్‌చార్జ్ భూమా కిషోర్‌రెడ్డి విమర్శించారు.శనివారం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దవంగలి గ్రామంలో గ్రామ నాయకులు ఓబయ్య,మాజీ సర్పంచ్‌లు నరసయ్య,నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు.అనంతరం గ్రామంలో భూమా కిషోర్‌రెడ్డి పలు వీధుల గుండా పర్యటిస్తూ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా నియోజకవర్గంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయన్నారు.కనీసం వీధి లైట్లు వేసే పరిస్థితి కూడా ప్రభుత్వానికి కాని,నాయకులకు కాని పట్టడంలేదన్నారు. పారిశుద్ధ్యం ఎక్కడిక్కడ పూర్తిగా పేరుకుపోయిందని ఆయన విమర్శించారు.కే ంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు,నిధులు ఇవ్వకుండా దోచుకుంటున్నరన్నారు.చివరకు పేదలకు పంపిణీచేసే బియ్యాన్ని కూడా సక్రమంగా పంపిణీ చేయడంలేదన్నారు.కేవలం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే తాలుకాలో తిరుగుతున్నారు తప్పా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రోడ్లను పరిశీలించడానికి సమయం దొరకడంలేదని ఆయన విమర్శించారు.జాతీయ రహదారుల వెంట తిరుగుతూ మహా అద్భుతంగా అభివృద్ధి జరిగిందని ఈ నాయకులు చెప్పుకోవడం హాస్యస్పం దంగా ఉందన్నారు. గోకులం షెడ్లకు నిధులు మంజూర్లె కలెక్టర్ల వద్ద ఉన్నా కూడా వాటిని ఇప్పించే స్థోమత ఈ నాయకులకు లేదన్నారు.ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి చేయకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథరెడ్డి, పసల రామనాథరెడి ్డ,నర్సిరెడి ్డ,హరిచంద్రారెడ్డి, పుల్లయ్య,పాలషరీఫ్, మధుసూదన్‌రెడ్డి,రమణ,చిన్న నరసింహులు,రమ ణారెడ్డి, లక్ష్మయ్య,జమాల్ బాషా,గౌస్,పాములేటి,నరసింహారెడ్డి,చంద్ర ఓబుళరెడ్డి,పుల్లయ్య,బ్రహ్మ నందరెడ్డి,లక్ష్మినారాయణ,శంకర్‌రెడ్డి,వెంకటేశ్వ రరెడ్డి పాల్గొన్నారు.

ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన భూమా కిషోర్‌రెడ్డి : మండలంలోని పెద్దవంగలి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు రెండు ట్రైసైకిళ్లను పంపిణీ చేసినట్లు భూమా కిషోర్‌రెడ్డి తెలిపారు.మరింత మందికి కూడా చేయూతనందిస్తామన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ప్రధాన రహదారులు గుంతలమయం

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

అవుకు,ఆగస్టు5,ప్రభాతవార్త: అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో ప్రధాన రహదారి వెంట నిత్యం వేలల్లో వాహనాలు తిరుగుతుంటాయి.ఈ రహదారి వెంట నంద్యాల నుండి బెంగుళూరుకు నిత్యం వాహనాలు తిరుగుతూ ఉన్నా కూడా వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత ్సరాలు పూర్తయిన ఎటువంటి మరమ్మతులు చేయకపోవడం చాలా దారుణంగా ఉందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలియజేశారు.ప్రభుత్వం చేయలేకపోతే సొంత నిధులతో రామాపురం గ్రామంలో రెండు కిలోమీటర్ల మేర రోడ్డు వేస్తామని బీసీ జనార్ధన్‌రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని కేవలం సచివాలయాలు,రైతు భరోసాలు కడితే అభివృద్ధి కాదని రోడ్డు బాగుంటేనే ఇండస్ట్రీలు వస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఆశ్రయం

-ఇళ్ళపట్టాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే

నంద్యాల క్రైం, ఆగష్టు 5, ప్రభాతవార్తః నంద్యాల నూనెపల్లె జాతీయ రహదారిపై నివసిస్తున్న నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలిచిందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, అర్డీట శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి ఎమ్మార్వో రమాదేవి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు అమతృరాజ్‌తో కలిసి నిర్వాసితులకు ఇళ్ళపట్టాలు పంపిణి చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లు లేక నూనెపల్లె ప్రాంతంలో హైవే పక్కన నివాస గృహాలు వేసుకొని జీవిస్తున్నారని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ కాలం గడిపే వారమని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు,పట్టాలు పంపిణి చేయడంలో కట్టుబడి ఉందనితెలిపారు. జిల్లాలో దాదాపు లక్షల్లో ఇళ్ళ నిర్మాణాలుజరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇళ్లులేని నిరుపేదలకు సొంతికళను నేరవేర్చిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని కొనియాడారు. ప్రభుత్వం గూడు,నీడ కల్పించాలనే సంకల్పంతో బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అనిల్‌అమృత్‌రాజు వైస్ చైర్మన్ పాంషావలి, వైయస్‌నగర్ ఇంచార్జీ రమణ, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, మురళీ, వైసీపీ కౌన్సిలర్లు, అధికారులు సాయివర్మ, తదితరులు పాల్గొన్నారు.

బిజేపిలోకి 200మంది చేరిక

ఎమ్మిగనూరు, ఆగష్టు 05 ప్రభాతవార్త: : ఎమ్మిగనూరు అసెంబ్లీ నందు బిజేపి పార్టీపైన ఉన్న అభిమానంతో దాదాపు 200మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో 30 కుటుంబాలు, మహిళలు పదిమంది, మండల పరిధిలోని కడివెళ్ల గ్రామం నుండి 30 కుటుంబాలు, గోనెగండ్ల మండలం పెద్ద మర్రివీడు గ్రామం నుండి 20 కుటుంబాలు, నందవరం మండలం నాగలదిన్నె నుండి ప్రతాప్ రామయ్య శెట్టి లాంటి ప్రముఖులు కూడ బిజేపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం కెఆర్,మురహరి రెడ్డి బిజేపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి పార్టీకి కార్యకర్తలే బలం అని వారికి బిజేపి పార్టీ అండగా ఉంటూ ప్రజల అభ్యునతికి పాటుపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్, రాముడు, సుధా నాయుడు, బిఎల్ నారాయణ, పాల్గోనడం జరిగింది.

బాడీబిల్డింగ్ పోటీలలో నంద్యాల పట్టణానికి 4 బంగారు పథకాలు

నంద్యాల మున్సిపల్, ఆగష్టు 5, ప్రభాతవార్తః దుబాయ్ దేశంలో జరుగుతున్న అంతర్జాతీయ బాడిబిల్డింగ్ పోటీలలో నంద్యాల పట్టణానికి చెందిన ఇద్దరు యువకులకు రెండు విభాగాల్లో నాలుగు బంగారు పతకాలు దక్కాయి. పట్టణంలో శోభా జిమ్ కేంద్రంలో శిక్షణ పొందిన పవన్, శ్యాంలు ఈబంగారు పతకాలు సాధించినట్లు శోభాజిమ్ అధినేత కృష్ణచైతన్య తెలిపారు. పవర్‌లిఫ్ట్ పోటీలలో 55 కేజిల విభాగంలో పవన్ 65 కేజిల విభాగంలో శ్యాంలు తలా ఒక్కొక్కటి చొప్పున బంగారు పతకాలు సాధించారు. అదేవిధంగా బాడీబిల్డింగ్‌లో పవన్, శ్యాంలకు మళ్లి రెండు బంగారు పతకాలు సాధించి అంతర్జాతీయస్థాయిలో నంద్యాల పట్టణానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని అభినందించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

:-కేసు నమోదు చేసిన పోలీసులు

రచ్చుమర్రి(మంత్రాలయం),ఆగస్టు 5,ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఓ గుర్తు తెలియనివాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మరకు కర్ణాటక రాష్ట్రం,యాదగిరి జిల్లా కుంబర్‌పేట గ్రామానికి చెందిన రమేష్(27) అనే యువకుడు రచ్చుమర్రి గ్రామంవద్ద వెళుతుండగా రాత్రి సమయం కావడంతో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొంది.ఈ సంఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన యువకుడికి తల్లిదండ్రులు ఇద్దరు చనిపోగా వారి బాబాయి అయిన బసవరాజు వద్ద ఉంటున్నాడు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.బాబాయి బసవరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నంద్యాల్లో ఘోర అగ్నిప్రమాదం

-విద్యుత్ సర్క్యూట్ వల్లే ప్రమాదం

-దాదాపు 2.50 కోట్లు అస్తినష్టం అని బాధితుల అరోపణ

-హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే శిల్పా

నంద్యాల క్రైం, ఆగష్టు 5, ప్రభాతవార్తః నంద్యాల గాంధీచౌక్ వన్‌టౌన్ పరిధిలోని కూరగాయల మార్కెట్‌లో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదశాత్తు విద్యుత్ సర్క్యూట్ కారణంగానే దుకాణాలు, కూరగాయలు, బీరువాలు, ఆటోలు స్కార్పియో వాహనం, తోపుడు బండ్లు, షెడ్లు, మంటల్లో కాలిపోయి బూడిద అయ్యాయి. భారీ నష్టం సంభవించింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న అగ్నిమాపకశాఖ అధికారులు హుటాహుటిన వెళ్లి మంటలను అర్పివేశారు. నంద్యాల కూరగాయల మార్కెట్‌కు రాష్ట్రం, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు వుంది. వివిధ రాష్ట్రాల నుండి ఫ్రూట్స్ నంద్యాల మార్కెట్‌కు వస్తుంటాయి. రోజుకు లక్షల రూపాయాల్లో వ్యాపారాలు జరుగు తాయి.ప్రమాదంలో దాదాపు రూ.2.50 కోట్ల అస్తినష్టం సంభవించిందని కూరగాయాల, పండ్ల వ్యాపార బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కూరగాయలమార్కెట్‌కు చేరుకొని ప్రమాదం సంభవించిన కారణాలు బాధితులతో తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగి నష్టపోయామని అవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టాన్ని కలెక్టర్లు అధికారులతో సమావేశమై నష్టాన్ని అంచనావేసి బాధితులకు పరిహారం అందేలా చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ఘనంగా టిజి భరత్ జన్మదిన వేడుకలు

బనగానపల్లె రూరల్, ఆగష్టు 5, ప్రభాతవార్తః

తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ అర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అధ్వర్యంలో శనివారం టిజి భరత్ జన్మదినం సందర ్భంగా పట్టణంలోని టంగటూరి శీనయ్య కార్యాలయం నందు కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ టిజి భరత్ అర్యవైశ్యులు అందుబాటులో ఉండి ఎన్నోసేవా కార్యక్రమాలు చేస్తున్నారని రాబోయే కాలంలో ప్రజలకు మరిన్నిసేవలు అందించాలని అకాంక్షించారు. ఈకార్యక్రమంలో అర్యవైశ్య మాజీ అధ్యక్షులు శివచంద్రయ్య, జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ కాసుల జంగం శెట్టి, అర్యవైశ్య నాయకులు డి సుబ్రమణ్యం, బండారు ప్రకాష్, వంకధార ప్రసాద్, తపాల దస్తగిరి, కామేష్, మంగంపేట టిడిపి నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

:-కేసు నమోదు చేసిన పోలీసులు

రచ్చుమర్రి(మంత్రాలయం),ఆగస్టు 5,ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఓ గుర్తు తెలియనివాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మరకు కర్ణాటక రాష్ట్రం,యాదగిరి జిల్లా కుంబర్‌పేట గ్రామానికి చెందిన రమేష్(27) అనే యువకుడు రచ్చుమర్రి గ్రామంవద్ద వెళుతుండగా రాత్రి సమయం కావడంతో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీకొంది.ఈ సంఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన యువకుడికి తల్లిదండ్రులు ఇద్దరు చనిపోగా వారి బాబాయి అయిన బసవరాజు వద్ద ఉంటున్నాడు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.బాబాయి బసవరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

:-ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి

మంత్రాలయం,ఆగస్టు 5,ప్రభాతవార్త: నియోజకవర్గంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శనివారంమండలంలోని రైతులకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఉచిత విత్తనాలను మహిళా రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులను ప్రోత ్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10,000 విలువచేసే 16 రకాల విత్తనాలను ఉచితంగా అందజేశారు.జిల్లాలో 1648 మంది రైతులకు నియోజకవర్గంలో 53 మంది రైతులకు ఈ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.రైతులు ఈ విత్తనాలను తప్పనిసరిగా సాగుచేసి ఫలితం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి,వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సిఐ శ్రీనివాసులు,సర్పంచ్ భీమయ్య,మల్లికార్జున,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,ఎస్‌సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాసకుమార్,సూపరిండెంట్ ఆలిభాషా,సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లైన్ ఇన్స్‌పెక్టర్ గారు.. సభలో నుండి బయటకు వెళ్లండి

మండల్‌మీట్‌కు హాజరుకాని ట్రాన్సుకో ఏఈ పై ఆగ్రహం

జూపాడుబంగ్లా, ఆగస్టు 5 ప్రభాతవార్త : మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఎంపిపి సువర్ణమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు తరచూ గైర్హాజరవుతున్నారని, అధికారులు ఎందుకు హాజరుకావడం లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మండలస్థాయి అధికారులు అభివ ృద్ధి నివేధిలు వివరించారు. విద్యుత్ శాఖకు చెందిన లైన్‌ఇన్‌స్పెక్టర్ కోటేశ్ మాట్లాడుతుండగా తూడిచెర్ల సర్పంచ్ బాలమద్దిలేటి కలుగజేసుకుని గ్రామంలో ఓ రైతు పొలంలో విద్యుత్ స్థంబాలు ఇరిగి పడిపోయాయని, వాటి స్థానంలో కొత్త స్థభాలు అమర్చాలని ట్రాన్సుకో ఏఈ రామాచారికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి నీవు ఎందుకు వచ్చావు.. మీ ఏఈ రావాలి కదా.. నీవు సమావేశం నుండి తక్షణమే బయటకు వెళ్లిపో అంటూ కోటేష్‌పై గదగద స్వరంతో ఆయన ఊగిపోయారు. ఈ సందర్భంగా జెడ్పీటిస్సీ పోచా జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ గడపగడకు మన ప్రభుత్వం నిధులు మంజూరైనప్పటికి గ్రామాలలో ఎందుకు పనులు చేపట్టడం లేదని పిఆర్‌ఏఈ బషర్‌ను ప్రశ్నించారు. మండ్లెంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పక్కన జాతీయ రహదారి 340 సి వెళ్లుతుందని, పాఠశాలకు సమీపంలో ఫ్లైఓర్ బ్రిడ్జి నిర్మాణం కోసం మండల తీర్మానం చేసి నేషనల్ హైవే అధికారులకు పంపాలని కోరారు. పారుమంచాలలో జెజెఎం కింద రూ.56 లక్షలు నిధలు మంజూరు కావడం జరిగిందని పనులు చేసేందుకు కాట్రాక్టర్లు ఎవ్వరు ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ మండలంలోని లింగాపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద భూసర్వేకు ఎంపిక చేయడం జరిగిందని, ఆ గ్రామంలో భూసర్వే పూర్తి చేయడంతోపాటు పొలం గట్లకు సరిహద్దు రాళ్లు కూడా పాతడం జరిగిందన్నారు.ఫేజ్-2 కింద తర్తూరు,తంగడంచ, మండ్లెం, 80 బన్నూరు గ్రామాలలో భూ రీసర్వే చేస్తున్నామన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేందుకు ఓటరు జాబితాలో నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఓ సుబ్రమణ్యం శర్మ, మండల ఉపాధ్యక్షులు క ృష్ణారెడ్డి, వెంకటరమణమ్మ, ఐసిడిఎస్ అదనపు సిడిపి మంగవల్లి, ఇంజనీర్లు బషీర్, నాగేంద్ర, జ్యోతి, ఏపిఎం అంబమ్మ, టెక్నికల్ ఈసి నజీర్ సర్పంచులు, ఎంపిటిస్సీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసింది...

- చివరిదాకా పాల్గొనని బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గం....

మిడుతూరు, ఆగస్టు05, ప్రభాతవార్త ; ఎన్నో ఒడిదుడుకులు, ఉత్కంఠత, ఎదురు ప్రశ్నలు, పరిష్కారం కానీ వివాదాల మధ్య నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ చేపట్టిన మిడుతూరు మండల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం మండలకేంద్రంలో ముగిసింది. మండలకేంద్రమైన మిడుతూరులో శనివారం ఎమ్మెల్యే చివరిరోజున గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సమయపాలన పాటించాలని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని అప్పుడే భవిష్యత్‌లో మంచి హోదాను పొంది అందరి మన్ననలను పొందగలరన్నారు. గడపగడపలో పాల్గొన్న కొందరు అధికారులకు రివార్డులు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది ఇలా ఉండగా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వర్గం, ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గం అంటూ అధికార పార్టీకి చెందిన వారు రెండు వర్గాలుగా విడిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే గడపగడపలో సిద్ధార్థ వర్గానికి చెందిన నాయకులు చివరిదాకా పాల్గొనకపోవడం గమనార్హం. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడప కార్యక్రమం ఇరువురి మధ్య ఉన్న బేధాభిప్రాయాలను తొలగించలేకపోయింది. ఏదైతేనేమి ఒకే పార్టీలో ఉన్న ఎంతో ఉత్కంఠత పరిస్థితుల మధ్య గడపగడప కార్యక్రమం ముగిసింది. దీంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతారాముడు, వెంకటస్వామి, కాలా రమేష్, గోవర్ధన్‌రెడ్డి, ఇనాయతుల్లా, పుల్లయ్య, నాగన్న, ఎంపీడీఓ జీఎంఎస్ రెడ్డి, తహసీల్దార్ ప్రకాష్‌బాబు, ఈఓఆర్‌డీ ఫకృద్దీన్, ఏఓ పీరునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనస్వాగతం

తుగ్గలి,ఆగస్టు 5,ప్రభాతవార్త : మండల పరిధిలోని మామిళ్లకుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార ్యక్రమానికి హాజరైన పత్తికొండ ఎమె ్మల్యే శ్రీదేవమ్మకు ఆ గ్రామ నాయకుడు సంఘాల సురేష్,కార్యకర్తలతో పాటు తన కుటుంబ సభ్యులతో కలిసి గజమాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి రాజు,పగటిరాయి జగన్నాథ్‌రెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుపై హత్యాయత్నం దుర్మార్గం

-మాజీ ఎమ్మెల్యే గౌరుచరితా

కల్లూరు, ఆగష్టు 5, ప్రభాతవార్తః మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ నాయకులు పుంగనూరులో హత్యాయత్నానికి పాల్పడం ఎంతో దుర్మార్గ చర్య అని పాణ్యం ఎమ్మెల్యేమాజీ ఎమ్మెల్యే గౌరుచరితా రెడ్డి తెలిపారు. శనివారం పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అధ్వర్యంలో టిడిపి నాయకులు కర్నూలు నగరంలో కొవ్వొత్తులతో ర్యాలీ చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగ